# ॥ స్థాయి 1 - శ్రీమద్భగవద్గీత శుద్ధ ఉచ్చారణ మార్గదర్శిక ॥

**(ఈ మార్గదర్శిక ప్రాథమిక స్థాయి భగవద్గీత సాధకుల కోసం రూపొందించబడింది)**

## హ్రస్వ మరియు దీర్ఘాక్షరములు – ఉచ్చారణ నియమములు

- లఘువు – **'అ, ఇ, ఉ, ఋ, ఌ '** లు మరియు వీటితో వచ్చిన అక్షరముల ఉచ్చారణను హ్రస్వ (సమయము-ఒకమాత్రకాలము/ రెప్పపాటు ) ము చేయాలి, దీర్ఘము కాదు.
- దీర్ఘము - **'ఆ, ఈ, ఊ, ౠ, ఏ, ఐ, ఓ, ఔ '** . లు మరియు వీటితో వచ్చిన అక్షరముల ఉచ్చారణను దీర్ఘము (సమయము-రెండుమాత్రకాలములు ) చేయాలి, హ్రస్వము కాదు.

### అనుస్వారము – ఉచ్చారణ నియమాలు:

- అనుస్వారము (సున్న):- అనుస్వారము అంటే స్వరములను అనుసరించి ఉండేది అని అర్థము. దీని ఉచ్చారణ ముక్కు/నాసిక సహాయముతో చేయబడుతుంది. ఈ అనుస్వారము తెలుగులో వర్ణము పక్కన 'సున్న' లాగా సంస్కృతం లో వర్ణము పైన బిందువు లాగా, మరికొన్ని సార్లు 'మ్' గాను వ్రాయబడుతుంది.
- అనునాసిక/నాసికములు:- అనునాసికలు అంటే నాసికా హల్లులు. వీటిని నోరు మరియు ముక్కు సహాయముతో ఉచ్చారణ చేస్తాము. తెలుగు అక్షరమాలలోని హల్లులలో 5వర్గముల '(క, చ, ట, త, ప)' యొక్క ఆఖరి(5వ) అక్షరములు అనునాసికలుగా చెప్పబడతాయి. '(**ఙ్,** ఞ్, ణ్, న్,మ్)'
- అనుస్వార ఉచ్చారణ దాని తరువాత వచ్చే వర్ణము మీద ఆధారపడి ఉంటుంది. అంటే అనుస్వార ఉచ్చారణ యొక్క ధ్వని ఆతరువాత వచ్చే వర్ణానుసారము మార్పు చెందుతూ ఉంటుంది.

హల్లులు(వ్యంజనములు) – వర్గములు: సంస్కృతములో హల్లుల ఉత్పత్తి స్థానములను బట్టి, హల్లులు వివిధ వర్గములుగా విభజించబడినవి (చివరి పుట లోని చిత్రం చూడగలరు). ప్రతి వర్గము, అందులోని మొదటి అక్షరం ఆధారంగా గుర్తించబడుతుంది.. అవి :

## 'క' వర్గము - కణ్ఠ్యములు

- **'క్, ఖ్, గ్, ఘ్, ఙ్'** - కంఠము' నుండి పుట్టిన వర్ణములు, కనుక వీటిని 'కణ్ఠ్యములు' అంటారు.
- ఈ వర్గమునకు అనునాసిక **'ఙ్'** కనుక, ఈ వర్గమునకు సంబంధించిన అక్షరములకు ముందు ఉన్న అనుస్వారము ను **'ఙ్'** గా పలుకవలెను.

  ఉదా. **:- కంకణ ( కఙ్కణ), పంఖ (పఙ్ఖ), గంగా (గఙ్గా), సంఘ (సఙ్ఘ)**
- **'క్ష'** అనునది సంయుక్తాక్షరము., **క్+ష** అక్షరముల కలయిక. దీనిలో మొదటి అక్షరము **'క్'** కనుక, **'క్ష'** అను అక్షరానికి ముందు ఉన్న అనుస్వారము 'ఙ్' గా పలకవలెను.

  ఉదా. :- సంక్షిప్త **(సఙ్క్షిప్త)**

## ‘చ’ వర్గము – తాలవ్యములు

- ‘చ్,ఛ్, జ్, ఝ్, ఞ్ – దవడల’ నుండి పుట్టిన వర్ణములు. వీటిని ‘తాలవ్యములు’ అంటారు.
- నాలుకను అంగిలిలోని ముందు (మెత్తటి) భాగానికి తగిలిస్తూ, దవడల సహాయముతో పలుకుతాము. ఈ వర్గమునకు అనునాసిక **‘ఞ్’** కనుక, ఈ వర్గమునకు సంబంధించిన అక్షరములకు ముందు ఉన్న అనుస్వారమును **‘ఞ్’** గా పలకవలెను.

  **ఉదా. :- చంచల – (చఞ్చల), పంఛీ (పఞ్ఛీ),పంజా (పఞ్జా), రాంఝా (రాఞ్ఝా)**

- **‘జ్ఞ’** అనునది సంయుక్తాక్షరము, **‘జ్’** మరియు **‘ఞ’** అక్షరముల కలయిక. దీనిలో మొదటి అక్షరము **‘జ్’.** కనుక, **‘జ్ఞ’** అను అక్షరానికి ముందు ఉన్న అనుస్వారము **‘ఞ్’** గా పలకవలెను.

  **ఉదా. :- ఇదం+ జ్ఞానం = ఇదఞ్జ్ఞానమ్**

## ‘ట’ వర్గము - మూర్ధన్యములు

- **‘ట్, ఠ్, డ్, ఢ్, ణ్** - అంగిలిలో’ గట్టి(వెనుక) భాగాన్ని నాలుక కొన భాగము వెనుకకు మడిచి తాకుతూ పలికే వర్ణములు, వీటిని ‘మూర్ధన్యములు’ అంటారు.
- ఈ వర్గమునకు అనునాసిక **‘ణ్’** కనుక, ఈ వర్గమునకు సంబంధించిన అక్షరములకు ముందు ఉన్న అనుస్వారమును **‘ణ్’** గా పలుకవలెను.

  **ఉదా. :- ఘంటా (ఘణ్టా),కంఠ ( కణ్ఠ),పండిత ( పణ్డిత), షంఢ(షణ్ఢ)**

## ‘త’ వర్గము – దన్త్యములు

- **‘త్, థ్, ద్, ధ్, న్** – దంతముల’ నుండి పుట్టిన వర్ణములు, వీటిని ‘దన్త్యములు’ అంటారు. వీటి ఉచ్చారణ దంతముల సహాయముతో పలుకుతాము.
- ఈ వర్గమునకు అనునాసిక **‘న్’** కనుక, ఈ వర్గమునకు సంబంధించిన అక్షరములకు ముందు ఉన్న అనుస్వారమును **‘న్’** గా పలకవలెను.

  **ఉదా.:- పంత (పన్త),పంథ (పన్థ), కంద (కన్ద), అంధ (అన్ధ)**

- ‘త్ర’ అనునది సంస్కృతములో సంయుక్తాక్షరము, **‘త్’** మరియు **‘ర’** అక్షరముల కలయిక. దీనిలో మొదటి అక్షరము **‘త్’** కనుక, **‘త్ర’** అను అక్షరానికి ముందు ఉన్న అనుస్వారము **‘న్’** గా పలకవలెను.

  **ఉదా.:- తంత్ర (తన్త్ర)**

## ‘ప’ వర్గము - ఓష్ఠ్యములు

- **‘ప్, ఫ్, బ్, భ్, మ్** - పెదవుల’ నుండి పుట్టిన వర్ణములు. వీటిని ‘ఓష్ఠ్యములు’ అంటారు. వీటి ఉచ్చారణ పెదవుల సహాయముతో పలుకుతాము.
- ఈ వర్గమునకు అనునాసిక **‘మ్’** కనుక, ఈ వర్గమునకు సంబంధించిన అక్షరములకు ముందు ఉన్న అనుస్వారమును ‘మ్’ గా పలకవలెను.

  **ఉదా.:- కంప (కమ్ప), చంపా(చమ్పా), దంభ(దమ్భ), ఇంఫాల (ఇమ్ఫాల), సంబల(సమ్బల)**

## విశిష్ట వర్గము/వర్ణములు -

'క' నుండి 'ప' వరకు గల వర్గములోని వర్ణముల ముందు వచ్చే అనుస్వారములను ఏవిధంగా ఉచ్చరించాలి అనే విషయం మనం ఇప్పటి వరకు తెలుసుకున్నాము. ఇప్పుడు ప్రత్యేక వర్గములోని వర్ణములు అయిన **'య, ర, ల, వ, శ, ష, స, హ'** లకు ముందు వచ్చు అనుస్వార ఉచ్చారణ ఏవిధంగా చేయాలో తెలుసుకుందాము.

ఉచ్చారణ ఏవిధముగా చేయాలి, అనే స్పష్టత కోసమే కోష్టకము(బ్రాకెట్) లో అక్షరము ఇవ్వడము జరిగినది. వాస్తవముగా ఆ అక్షరము అక్కడ లేదు. అనుస్వార ఉచ్చారణ మరియు కొత్తగా నేర్చుకునే విద్యార్థుల ఉచ్చారణ సౌలభ్యము కోసమే ఆ అక్షరము అక్కడ ఇవ్వడమయినది.

ఒక పదము మధ్యలో అనుస్వారయుక్తమైన వర్ణము తరువాత 'య' నుండి 'హ' వరకు వచ్చు వర్ణముల ఉచ్చారణకు సంబంధించిన ఉదాహరణములు:

- ఒక పదము మధ్యలో అనుస్వారయుక్తమైన వర్ణము తరువాత **'య'** నుండి **'హ'** వరకు గల విశిష్ట వర్గములోని వర్ణములు ఉన్నచో, ఆ అనుస్వార ఉచ్చారణ సానునాసికాలైన **'య్ఁ' 'ల్ఁ', 'వ్ఁ'** లుగా పలుకుతాము
    - **య** - సంయమ [సం (య్ఁ )యమ],సంయోగితా[సం (య్ఁ ) యోగితా], సంయుక్త [సం (య్ఁ )యుక్త]
    - **ల** - సంలగ్న [ సం (ల్ఁ ) లగ్న ], సంలాప [ సం (ల్ఁ ) లాప్]
    - **వ** – సంవాద [ సం (వ్ఁ )వాద], సంవర్ధన [ సం (వ్ఁ ) వర్ధన], సంవేదనా [ సం (వ్ఁ ) వేదనా]
    - **ర** - సంరచనా [ సం (వ్ఁ ) రచనా], సంరక్షణ [ సం (వ్ఁ )రక్షణ], సంరేఖణ [ సం (వ్ఁ ) రేఖణ]
    - **శ/ష** – సంశయ [ సం (వ్ఁ ) శయ], వంశ [ వం (వ్ఁ ) శ], దంశ [ దం (వ్ఁ ) శ], దంష్ట్రా [ దం (వ్ఁ ) ష్ట్రా], సంశ్రయ [సం (వ్ఁ ) శ్రయ]
    - **స** - కంస [ కం (వ్ఁ )స], సంసార [ సం (వ్ఁ ) సార], సంసర్గ [ సం (వ్ఁ ) సర్గ]
    - **హ** – సింహ [ సిం (వ్ఁ ) హ], సంహార [ సం (వ్ఁ ) హార], సంహితా [ సం (వ్ఁ ) హితా]

- ఒక పదము చివర అనుస్వారయుక్తమైన వర్ణము తరువాత **'య'** నుండి **'హ'** వరకు వచ్చు వర్ణముల ఉచ్చారణకు సంబంధించిన ఉదాహరణములు:
    - **య** – ధర్మ్యామృతమిదం(య్ఁ) యథోక్తమ్
    - **ర** -లోకమిమం(మ్) రవిః
    - **ల** -తదోత్తమవిదాం(ల్ఁ ) లోకాన్
    - **వ** -ధ్యానం( వ్ఁ) విశిష్యతే
    - **శ/ష** – ఇదం(మ్) శరీరమ్
    - **స** - ఏవం(మ్) సతత
    - **హ** - క్షయం(మ్) హింసామ్

## విసర్గ(ః) – ఉచ్చారణ నియమాలు

విసర్గ అనునది స్వరమును/అచ్చులను అనుసరించి ఉంటుంది. సాధారణంగా విసర్గను **'అహ'** అని పలుకుతాము, కాని, అన్ని చోట్ల ఒకే విధమైన ఉచ్చారణ ఉండదు. కొన్ని సార్లు విసర్గకు ముందు ఉన్న అక్షరాలను బట్టి, మరికొన్నిసార్లు విసర్గ తరువాత వచ్చిన అక్షరాలను బట్టి దీని ఉచ్చారణ చేయబడుతుంది.

### 1వ నియమం: పంక్తి చివర ఉన్న పదములో విసర్గ ఉచ్చరించు విధానము:-

భగవద్గీత శ్లోకములో పంక్తికి చివర ఉన్న విసర్గ ఉచ్చారణ, ముందు అక్షరానికి ఉన్న స్వర ధ్వనిని బట్టి **'హ, హా, హి, హు, హే, హో'** మొదలగు విధములుగా మారుతూ ఉంటుంది. ఇప్పుడు వాటిని ఉదాహరణలతో చూద్దాము.

### విసర్గకు ముందు ఉన్న స్వరము:

- **'అ' కారము** ఉన్నట్లయితే విసర్గ ఉచ్చారణ **'హ/హా'** అని పలకాలి. ఉదా:- సంశయః - సంశయ**హ**
- **'ఆ' కారము** ఉన్నట్లయితే విసర్గ ఉచ్చారణ **'హా'** అని పలకాలి. ఉదా:- రతాః – రతా**హా**
- **'ఇ, ఈ, ఐ' కారము** ఉన్నట్లయితే విసర్గ ఉచ్చారణ **'హి'** అని పలకాలి. ఉదా:- మతిః -మతి**హి**, ధర్మైః – ధర్మై **హి'**
  - **'ఉ, ఊ, ఔ' కారము** ఉన్నట్లయితే విసర్గ ఉచ్చారణ **'హు'** అని పలకాలి. ఉదా:- కురుః – కురు**హు** ,గౌః – గౌ**హు**
- **'ఏ' కారము** ఉన్నట్లయితే విసర్గ ఉచ్చారణ **'హే'** అని పలకాలి. ఉదా:- భూమేః –భూమే**హే**
- **' ఓ' కారము** ఉన్నట్లయితే విసర్గ ఉచ్చారణ **'హో'** అని పలకాలి. ఉదా:- మానాపమానయోః – మానాపమానయో**హో**

### 2వ నియమము: కొన్ని విశిష్ట వర్ణములకు ముందు వచ్చే విసర్గను ఉచ్చరించు విధానము:-

రెండు పదముల మధ్య ఉండే విసర్గ యొక్క ఉచ్చారణ మొదటి పదము తరువాత వచ్చే పదము యొక్క మొదటి అక్షరం ఆధారంగా మారుతూ ఉంటుంది.

- విసర్గ తరువాత **'క'** లేదా **'ఖ'** వచ్చినట్లయితే, ఆ విసర్గ ఉచ్చారణ **'ఖ్'** లాగా పలకవలెను.
  **ఉదా:- మైత్రః కరుణ ఏవ చ - మైత్రః (ఖ్) కరుణ ఏవ చ**
- విసర్గ తరువాత **'ప'** లేదా **'ఫ'** వచ్చినట్లయితే, ఆ విసర్గ ఉచ్చారణ **'ఫ్'** లాగా పలకవలెను.
  **ఉదా:- తతః పదం తత్పరిమార్గితవ్యం - తతః(ఫ్) పదం(న్) తత్పరిమార్గితవ్యం(మ్)**
  **గమనిక:-** పై రెండు సందర్భాలలో విసర్గ ఉచ్చారణ నిజానికి **'క'** అనే అక్షరం **'ఖ్'** గాను, **'ప'** అనే అక్షరం **'ఫ్'** గాను మారదు. అది కేవలం విసర్గ తర్వాత వచ్చే **'క/ఖ'** లేదా **'ప/ఫ'** అనే అక్షరాన్ని పలకడానికి మన నోరుని సిద్ధం చేసేటప్పుడు బయటకు వచ్చే ధ్వని **'ఖ్/ ఫ్'** లా వినిపించాలి.
- విసర్గ తరువాత **'శ, ష, స'** వచ్చినట్లయితే, ఆ విసర్గ ఉచ్చారణ **'శ్, ష్, స్'** అని పలకవలెను.
  ఓ

  **ఉదా.:- యో మద్భక్తః స మే ప్రియః - యో మద్భక్తస్స మే ప్రియః**
  **ఊర్ధ్వమూలమధః శాఖమ్ - ఊర్ధ్వమూలమధశ్శాఖమ్**
  **మనః షష్ఠానీన్ద్రియాణి - మనష్షష్ఠానీన్ద్రియాణి**
  **సన్తుష్టః సతతం - సన్తుష్టస్సతతం**

**ప్రత్యేక నియమము**

ఒకవేళ విసర్గ తరువాత - **'క్ష'** వచ్చినట్లయితే, ఆ విసర్గను 1వ నియమము లో చెప్పినట్లుగా కేవలము **'హ, హి, హు'** అనే విధంగా ఉచ్చారణ చేయాలి.

**ఉదా:- తేజః క్షమా ధృతిః శౌచమ్ - తేజహ క్షమా ధృతిశ్శౌచమ్,**
**ధృతిః క్షమా – ధృతిహి క్షమా,**
**ప్రాహుః క్షేత్రజ్ఞ – ప్రాహుహు క్షేత్రజ్ఞ**

## విసర్గ సంధి నియమాలు

భగవద్గీతలో కొన్నిచోట్ల విసర్గ 'ర్, శ్, ష్, స్' మొదలగు విధాలుగా మారడం చూస్తాము. విసర్గ సంధి నియమాల ప్రకారం ఈ మార్పు వస్తుంది.

**ఉదా :- బుద్ధిః యో - బుద్ధిర్యో , పరయోపేతాః తే - పరయోపేతాస్తే , వేదైః చ - వేదైశ్చ**

ఈ విసర్గ సంధి నియమాలు చాలా విస్తృతమైనవి. కనుక, వాటిని రాబోయే స్థాయిలలో తెలుసుకుందాము. ప్రస్తుతం PDF లో ఏవిధంగా ఇవ్వబడిందో, అదేవిధంగా నేర్చుకోవాలి.

**ఇక్కడ గమనించవలసిన విషయము ఏమిటంటే, విసర్గ తర్వాత పైన చెప్పిన వర్ణములు కాకుండా మరి ఏ ఇతర వర్ణములు వచ్చినా కూడా, విసర్గ ఉచ్చారణ, నియమము 1 ప్రకారము హ, హు, హె, హి, హౌ ఆది., లాగా ఉంటుంది.**

## అవగ్రహము (ఽ/ऽ)

ఈ ఽ గుర్తును అవగ్రహం అంటారు. విసర్గ/పూర్వరూప సంధి జరిగినప్పుడు ఏర్పడిన 'అకార(అ)' లోపాన్ని ఇది సూచిస్తుంది. వాస్తవానికి ఈగుర్తుకు ప్రత్యేకమైన ఉచ్చారణ అంటూ ఉండదు. సంధి విడదీయునప్పుడు దాని అర్థం లోపించకుండా ఉండడానికి ఈ గుర్తును ఉపయోగిస్తారు.
వాసుదేవః + అభిరక్షతు => వాసుదేవో అభిరక్షతు => వాసుదేవోఽభిరక్షతు

**ఉదా:- ప్రయాణకాలే+అపి - ప్రయాణకాలేఽపి**

## ఆఘాత (||) – ఉచ్చారణ నియమాలు


- ఒక పదములో సంయుక్తాక్షరము (రెండు వ్యంజనముల కలయిక) వచ్చినప్పుడు, దాని ముందు వచ్చిన స్వరం మీద ఆఘాతచిహ్నము ఇవ్వబడినది. ఇక్కడ ఆఘాతము అనగా 'సంయుక్తాక్షరములోని' మొదటి అక్షరం రెండుసార్లు పలికినట్లుగా వత్తి పలకడము. ఆ విధంగా పలకాలి, అని తెలియడం కోసం, శ్లోకములలో అటువంటి సంయుక్తాక్షరాలకు ముందు ఉండే వర్ణముల పైన ఆఘాత చిహ్నము ( || ) ఇవ్వబడినది.
  **క్ష (క్+ష), త్ర (త్+ర), జ్ఞ (జ్ +ఞ), త్య (త్+య), వ్య (వ్+య), ప్ర (ప్+ర) మొ., సంయుక్త వర్ణములు**
  **ఉదాహరణ - మవ్యక్తమ్ = మవ్+ వ్యక్+ క్తమ్, మే ప్రియః = మేప్ + ప్రియః**
- ఒక వ్యంజనము (హల్లు) మరియు ఒక్క స్వరము(అచ్చు) కలయిక సంయుక్తాక్షరము అనబడదు. కనుక, అక్కడ ఆఘాతం ఉండదు. అటువంటివి ఉచ్చరించేటప్పుడు వత్తి పలకవలసిన అవసరం లేదు.
  **ఉదా:- విసృజామ్యహమ్** అనే పదము లో **'సృ'** అనేది **'స్'** అనే వ్యంజనము (హల్లు) మరియు **'ఋ' (ృ)** అనే స్వరము (అచ్చు) కలయిక. ఇక్కడ **'సృ'** అనేది సంయుక్తాక్షరం కాదు కనుక, **'వి'** అనే అక్షరం మీద ఆఘాత చిహ్నము ఉండదు.
  సంయుక్త వర్ణమునకు ముందువచ్చిన స్వరము మీద మాత్రమే ఆఘాత చిహ్నము ఉంటుంది. అంతేగాని హల్లు మీద, అనుస్వారము మీద లేక విసర్గ మీద ఆఘాతచిహ్నము ఉండదు.
  ఉదాహరణ: ' **వాసుదేవం(వ్ం) వ్రజప్రియమ్ లో** 'వ్ర' సంయుక్తాక్షరము అయినప్పటికీ , దాని ముందు అనుస్వారము ఉంది గాబట్టి ఆఘాత చిహ్నము రాదు.
- కొన్ని స్థానాలలో స్వరము/అచ్చు తర్వాత సంయుక్తాక్షరం వచ్చినప్పటికీ, కొన్నిమినహాయింపుల ప్రకారం అటువంటి సంయుక్తాక్షరాల ముందు ఆఘాత చిహ్నము ఇవ్వబడదు. అవి
  1) ఒకే వర్ణము రెండు సార్లు వచ్చినప్పుడు అనగా ఒక అక్షరమునకు అదే అక్షరము వత్తుగా వచ్చినప్పుడు, దాని ముందు అక్షరం మీద ఆఘాత చిహ్నము ఇవ్వబడదు.
  ఉదా.: 'మయ్యావేశ్య' అనే పదం లో **'మ'** మీద, **'ఉత్తిష్ఠ'** అనే పదం లో **'ఉ'** మీద ఆఘాత చిహ్నము ఉండదు.

2) మూడు అక్షరములు కలిసి సంయుక్తాక్షరంగా ఉన్నప్పుడు కూడా, ముందు అక్షరం మీద ఆఘాత చిహ్నము ఉండదు.

ఉదా.: **'భక్త్యా'** అనే పదం లో **'భ'** మీద మరియు, **'యేన్ద్రియ'** అనే పదం లో **'యే'** మీదా కూడా ఆఘాత చిహ్నము ఉండదు.

3) సంయుక్త వర్ణము లోని మొదటి అక్షరము 'రేఫము లేదా హకారము' అయినప్పుడు అనగా తెలుగులో **'ర'** మరియు **'హ'** అనే అక్షరాలు వాటి వత్తుల లాగా కాకుండా, పూర్తి అక్షరం లాగా వ్రాసినప్పుడు కూడా , దాని ముందు అక్షరం మీద ఆఘాత చిహ్నము ఉండదు. ఉదా.: 'సర్వత్ర' అనే పదం లో **'స'** అనే అక్షరం మీద, 'గుహ్య' అనే పదం లో 'గు' అనే అక్షరం మీద కూడా ఆఘాతచిహ్నము ఉండదు

**సంస్కృత భాషలో వర్ణములను ఉచ్చరించుటకు నోటిలోని విభిన్న స్థానములను ఉపయోగిస్తాము. క్రింది చిత్రంలో వర్ణముల ఉచ్చారణా స్థానములను చూపడం జరిగింది. నిర్దిష్టమైన వర్ణోత్పత్తి స్థానములను ఉపయోగించి మనం మన ఉచ్చారణను మరింత శుద్ధంగా చేసుకోవచ్చును. సంస్కృత భాష ఎంతో వైజ్ఞానికమైనది మరియు సమృద్ధమైనది అనే విషయాన్ని కింది చిత్రం ద్వారా తెలుసుకొనగలము.**




|| इति ||

*గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించగోరితే పూర్వానుమతి తప్పనిసరి. అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి*